హైదరాబాదు ఎడిషన్ HYDERABAD EDITION

ఆంధ్ర సచిత్ర వార పత్రిక
చందా వివరాలు

	మ్యాన్ ఏజెంటుద్వారా రు. పై.	పోస్టుద్వారా రు. పై.
సంవత్సర చందా	31-20	33-80
అర్ధ సంవత్సరం	15-60	16-90
మూడుమాసములకు	7-80	8-45

మేనేజరు, ఆంధ్రపత్రిక

ఉదయం * హైదరాబాదు బుధ వార * 16-7-1975
THE ANDHRAPATRIKA Regd, H/HD-231

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం: 62
సంచిక: 105
పుటలు: 6
వెల: 25 పైసలు

అందమైన వజ్రములు
ద్వి గుణీకృతమైన ఆనంద మిచ్చే బహుమతి... అది మంచిదై వుండాలి పైగా మీచే యివ్వబడింది శ్రేష్ఠమైన వజ్రములకు పేరు పొందిన
భా పాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, థటన్ బజారు, మద్రాస్-3.

చేనేతపరిశ్రమను సంస్కరించేందుకు 6 వారాల్లో నూతన వ్యవస్థ: చటోపాధ్యాయ హామీ

"వాడిది ఆటపిస్తోలేగా! కురలా దాన్ని ఏదో రహస్యంగా దాచేసి ఏడిపిస్తారెందుకూ వాణ్ణి!"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూలై 15: చేనేత పరిశ్రమను చక్కదిద్దటానికి, చేనేత పనివారల స్థితిగతులను మెరుగుపరచటానికి సంకల్పించబడిన సంస్థా సంబంధమైన నూతన వ్యవస్థ ఎచ్చే ఆరువారాల్లో రూపొందించబడుతుంది.

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల చేనేత పరిశ్రమశాఖ ప్రతినిధులు నూతన ఆర్థిక కార్యక్రమాన్ని అమలు జరపటానికి తీసుకొనవలసిన చర్యలనుగురించి చర్చించుట కోసం కేంద్ర వాణిజ్యశాఖమంత్రి ప్రొఫెసర్ డి. పి. చటోపాధ్యాయను నేడు కలుసుకున్నప్పుడు ఆయన పై విధంగా హామీ యిచ్చారు.

ప్రధానమంత్రిచే ప్రకటించబడిన 20 సూత్రాల కార్యక్రమం క్రింద ఉద్దేశించబడిన నూతన వ్యవస్థలో కొన్ని యితర అంశాలతోపాటు చేనేత పరిశ్రమకు ఒక డెవలప్‌మెంట్ కమీషనర్ నియామకం గూడా వుంది.

మూడు రాష్ట్రాల మంత్రులు, కేరళ చిన్నతరహా పరిశ్రమలశాఖ కార్యదర్శి, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఉద్దేశించబడిన ఒక వినతిపత్రాన్ని గూడా సమర్పించారు.

చేనేత వస్త్రాలు నిలవలను రహస్యంచేయటానికి యిటీవల మంజూరు చేయబడిన 4 కోట్ల బుణాన్ని గ్రాంటుగా మార్చివేసి యిందు నిమిత్తం మరో రు. 6 కోట్ల బుణం విడుదల చేయవలసిదిగా యీ వినతిపత్రంలో కోరటం జరిగింది.

దేశంలో ఉత్పత్తియ్యే మొత్తం చేనేత వస్త్రాలలో 50 శాతం యీ నాలుగు దక్షిణాది రాష్ట్రాలలో తయారవుతుంది.

అన్ని నెంబర్ల దోవతులు, చీరల ఉత్పత్తిని చేనేతరంగానికి మాత్రమే ప్రత్యేకించాలనికూడా యీ నాలుగు రాష్ట్రాల ప్రతినిధులు కోరారు.

దేశంలో చీరలు, దోవతుల ఉత్పత్తిని పూర్తిగా చేనేతరంగానికి కేటాయించడం ద్వారా చేనేత పనివారికి పూర్తి పని కల్పించాలని ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల చేనేతశాఖమంత్రుల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని గట్టిగా అర్థించారు. పాకవస్త్రం ఉత్పత్తిని కూడా వీరికే అప్పగించాలనారు.

తమ రాష్ట్రాలలో పేరుకుపోయిన చేనేత వస్త్రం నిల్వలను విక్రయం చేసేందుకు రు. 10 కోట్ల గ్రాంటు మంజూరుచేయాలని వారు నేడు ప్రధానికి సమర్పించిన ఒక విజ్ఞప్తిలో కోరారు. వడ్డీలో స్వల్పకాలిక బుణంగా ఇచ్చిన రు. 4 కోట్లను కూడా గ్రాంటుక్రింద మార్చవలసిందని అర్థించారు. ప్రభుత్వం నిధించిన పరతులకారం వడ్డీలో రెండు సంవత్సరవాయిదాలలో నేత పనివారు ఆ బుణం తీర్చుకోలేదని విన్నవించారు.

ఈ మంత్రుల ప్రతినిధి వర్గం కన్నీసరు, ఆంధ్రప్రదేశ్ చేనేతశాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు ఆ తరువాత పత్రికల వారితో మాట్లాడుతూ, దక్షిణాదిలో చేనేతపరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాము చేస్తున్న ప్రయత్నాన్ని ప్రధాని మెచ్చుకున్నారని, దోవతులు, చీరల ఉత్పత్తిని చేనేతరంగానికి కేటాయించే విషయం పరిశీలించడానికి సుముఖత వెలబడించారని తెలియచేశారు.

మీర్జాపూర్, జూలై 15: జమాల్‌పూర్ దగ్గర పిడుగుపడి, కాలేజికి పోతున్న ఆరుగురు విద్యార్థులు చనిపోయారు. వీరంతా 19 ఏండ్ల లోపు వయసువారు.

రాష్ట్ర ఇరిగేషన్ ప్రాజెక్టులకు రు.100 కోట్లు ప్ర. బాంకు సహాయం

ముఖ్యమంత్రి వెంగళరావుతో బాంకు ప్రతినిధుల సంప్రతింపులు

హైదరాబాదు, జూలై 14: ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుతో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం సచివాలయంలో జరిపిన సంప్రదింపుల ఫలితంగా నాగార్జునసాగర్, పోచంపాడు, తుంగభద్ర ఎగువకాల్వ, కర్నూలు కడప కాల్వ క్రింద ఆయకట్టుల అభివృద్ధికి 62 కోట్ల రూపాయలు ప్రపంచబ్యాంకు సహాయం ఇస్తున్న సందర్భంలో ఈ బృందం ముఖ్యమంత్రిని కలిశారు.

అదేగాక నాగార్జునసాగర్ ఎడమకాల్వ పూర్తి, తవ్వకానికి గూడా ప్రపంచబ్యాంకు దాదాపు 40 కోట్ల రూపాయల దాకా సహాయం చేసే అవకాశం కనిపిస్తున్నది. ఈ ఏడాది పది కోట్ల రూపాయల దాకా కేంద్రం సహాయం పడుతుందని ఆశిస్తున్నారు. ప్రపంచబ్యాంకు సహాయంతో ఆంధ్రలో ఈ ప్రాజెక్టుల పనులు త్వరగా జరగగలవని ఆశిస్తున్నారు. గోదావరి బ్యారేజికి ఇదివరకే ప్రపంచబ్యాంకు దాదాపు 50 కోట్ల రూపాయలు సహాయాని చేయడానికి ఒప్పుకున్నది.

మైసాక్రిందఅరెస్టు చేయబడిన వ్యాపారి విడుదలకు సుప్రీం కోర్టు ఉత్తర్వు

న్యూఢిల్లీ, జూలై 15: ఉత్తరప్రదేశ్‌కు చెందిన క్రిపన్ మురారి అగర్వాలా అనే పెట్రోలు వ్యాపారిని 1974 నవంబరు 22 నుండి 'మైసా' క్రింద నిర్బంధించడం న్యాయవిరుద్ధమని సుప్రీంకోర్టు నేడు తీర్పు నిచ్చింది. ఆయన్ను వెంటనే విడుదల చేయాలని ఆదేశించింది.

1.60 లక్షల లీటర్ల వైట్ డీసెల్ ఆయిల్‌ను నిల్వ చేసినందుకు యీ వ్యాపారిని జిల్లా మేజిస్ట్రేటు నిర్బంధంలో పెట్టారు.

సుప్రీంకోర్టు డివిజన్ బెంచి తన తీర్పులో యిలా పేర్కొన్నది. పిటిషనర్‌దారు అయిన వ్యాపారి చర్యకు, ముఖ్యవసర సరుకుల పంపిణీకి మధ్య ఎలాంటి సంబంధమూ లేదు.

గోదావరి జలాల తగాదాపై ఉన్నతస్థాయి సంప్రతింపులు

హైదరాబాదు, జూలై 14: ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇవాళ సాయంత్రం దాదాపు ఒకగంట సేపు గోదావరి నదీజలాల తగాదాను గూర్చి ఉన్నతాధికారులతో సచివాలయంలో సమాలోచనలు చేశారు.

ఈ సమావేశానికి అడ్వకేట్ జనరల్ శ్రీ పులిగోరు రామచంద్రారెడ్డి, గవర్నమెంటు ప్లీడరు శ్రీ దంటు వెంకట్రప్పయ్యశాస్త్రి, పి. డబ్ల్యు. డి. కార్యదర్శి శ్రీ ఎం. గోపాలకృష్ణ, ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీ రావు సాహెబ్, పీఏ శాంజనీరు శ్రీ భగవతులు గోపాలకృష్ణమూర్తి పాల్గొన్నారు.

జూలై 19వ తేదీన గోదావరి జలాల తగాదాను గూర్చి కేంద్రమంత్రి శ్రీ జగజీవనరాం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రుల సభలో ఆంధ్రప్రదేశ్ అవలంబించవలసిన వైఖరిని గూర్చి వారు చర్చించారు. ఆగస్టు 11న గోదావరి జలాల తగాదాను గూర్చి బచావత్ సంఘం విచారణ చేస్తానని తేదీ నిర్ణయించినది.

కృష్ణా తగాదా తేలితేగాని గోదావరి వ్యవహారం ఎత్తుకోరాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అది నుంచి పట్టుబట్టారు. చివరకు అలాగే జరిగేటు సూచనలు కనిపిస్తున్నవి. ఈనెల 21న బచావత్ సంఘం ఖరారు తీర్పు కృష్ణా జలాల గూర్చి ఇస్తారనుకున్నది. జూలై 28కి వాయిదా

(మిగతా 8-వ కాలంలో)

పదిరోజులపాటు భారత్‌లో పర్యటించే నిమిత్తం 15వ తేదీన ఢిల్లీ చేరుకున్న గుయానా రిపబ్లిక్ అధ్యక్షుడు ఆర్థర్ ఛుంగ్, ఆయన సతి శ్రీమతి ఛుంగ్

ఐక్యరాజ్యసమితికి అమెరికా ఆర్థిక సహాయం నిలిపివేత?

డాక్టర్ కిసింజర్ బెదిరింపు: వర్ధమాన దేశాల 'నిరంకుశ ధోరణుల'పై విదేశాంగ మంత్రి ఆగ్రహం

న్యూయార్క్, జూలై 15: ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభలో వర్ధమాన దేశాలు సంఖ్యాబలంలో ,,నిరంకుశ పద్ధతులు, ననుసరిస్తే, సమితికి ఆర్థిక, ద్రవ్య సహాయాన్ని అమెరికా నిలిపివేయగల ఉదహరించి వేయగల దని విదేశమంత్రి శ్రీ హెన్రీ కిసింజర్ హెచ్చరించారు.

నిన్న మిల్వాకీ వద్ద ప్రపంచ వ్యవహారాల సంస్థ సమావేశంలో మాట్లాడుతూ వర్ధమాన దేశాలపై ఆయన చాలా తీవ్రమయిన విమర్శలు చేశారు.

అరబ్ దేశాలు సహా తృతీయ ప్రపంచ దేశాలు ఇస్రాయిల్‌ను సమితి సర్వప్రతినిధి సభనుంచి వెళ్లగొట్టడానికి 1974లో దక్షిణాఫ్రికా విషయంలో వలె—ఒక తీర్మానాన్ని బహుశః తీసుకు రావచ్చునన్న భావం శ్రీ కిసింజర్‌కు వుట్టట్లు ఆయన సంబంధారులు స్పష్టం చేశారు.

అయితే శ్రీ కిసింజరు మాత్రం ఈ విషయం తమ ప్రసంగంలో ప్రస్తావించలేదు.

సంఖ్య బలంతో వర్ధమాన దేశాలుంద్రి నిరంకుశ ధోరణతో మూకవుమ్మడిగా తమకిష్టం వచ్చినట్లు వోటు చేస్తున్నవని శ్రీకిసింజర్ ఆరోపించారు. సమితికి ఇవ్వాళ్టగా అమెరికా అందరి కన్నా అధికంగా ద్రవ్యసహాయం స్పందజేస్తూ వస్తున్నదని అల్పసంఖ్యాక రాజ్యాలు అల్పసంఖ్యాక వర్గాల మనోభావాన్ని గౌరవించి, న్యాయమయిన విధంగా వ్యవహరించక పోయినట్లయితే సమితికి అమెరికా ప్రజల మద్దతు దూరం కావచ్చునని ఆయన సూచించారు.

సిద్ధాంత సంబంధమయిన ఘర్షణ, మూకవుమ్మడిగా కలసికట్టుగా వోటింగు స్వార్థ ప్రయోజనాల సాధనకు వీలుగా సమితి ప్రణాళిక మార్గానికి కొత్త ప్రయత్నాలు ఇవన్నీ సమితిని రాజకీయ సంఘర్షణను నివారించి మానవ సంక్షేమం పెంపొందించే సాధనానికి బదులుగా రాజకీయ యుద్ధాన్ని ప్రేరేపించ గల సాధనంగా మార్పు చేసే ప్రమాదం ఏర్పడుతోందని అన్నారు.

వర్ధమాన దేశాలకు సహాయ పడడానికి సంపన్న పారిశ్రామిక దేశాలు మునుపటికంటె ఎక్కువ ఆతురతలో వున్నవని, అయినా ఎగుడు దిగుడు వోటింగు, మైనారిటీ సంఖ్యాబలం, నిరంకుశ పద్ధతులు ఇవన్నీ ఈ అవకాశాలను నాశనం చేయ గల సూచనలున్నవని వివరించారు.

వ్యవహార నిర్వహణ సంబంధమయిన లోపాలు అవకాశంగా తీసుకుని సమితి సభ్యత్వాన్ని తమ కనుకూలంగా మార్పు చేసుకునే వారిని శ్రీ కిసింజర్ విమర్శించారు.

'సమితినుంచి సస్పెండు చేయడం—వెళ్ళగొట్టడం భద్రతామండలి అధికారాలన్న సంగతి సుస్పష్టమే. కాని సమితి తన ప్రణాళికకు దూరమవడం ప్రారంభిస్తే అవలు సర్వప్రతినిధిసభ సమగ్రత, సమగ్రత—ఇతర ఉపసంస్థల సంగతి అలావుంచి—గుంచే మనకు ఆందోళన కలుగుతున్నది' అని చెప్పారు.

రైల్వే కార్మికుల హక్కుల రక్షణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 15: రైల్వే సిబ్బంది, ట్రేడ్ యూనియన్ హక్కుల పరిరక్షణకు అత్యవసర పరిస్థితివల్ల సంక్రమించిన అధికారాలను ఏవిధంగా వినియోగించవలసిందిగా దక్షిణమధ్య రైల్వే వర్కర్స్ యూనియన్ ప్రధాన మహాసభ ప్రధానమంత్రికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానించింది.

మహాసభ జూన్ 13, 14 తేదీలో ఇక్కడ శ్రీ పి. కె. కుమరన్ అధ్యక్షతన జరిగింది. సమావేశ తీర్మానాలను శ్రీ కుమరన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జోశ్యభట్ల సర్వదారాయుడు చేడికక్కడ విలేకరుల గోష్ఠిలో విడుదల చేశారు.

రైల్వే సిబ్బందిపై తీసుకున్న శిక్షాత్మక చర్యలు సమ్మెటిని రద్దుచేసి 1974 సమ్మె సందర్భంగా జర్మరన్ చేసిన సిబ్బందిని అందరినీ తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని కూడా మహాసభ తీర్మానించింది.

చెర్లోపల్లిలోని అణు ఇంధన వ్యవస్థ విస్తరణ

హైదరాబాదు జూలై 14: చెర్లోపల్లిలోని అణుఇంధన వ్యవస్థను మరో పాతిక కోట్ల రూపాయలతో విస్తరిస్తున్నారు.

ఈ సందర్భంలో అణుఇంధన వ్యవస్థ అధ్యక్షులు డా. సేన్గుప్తా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బలరాం వెంగళరావును సచివాలయంలో కలుసుకొని రాష్ట్రప్రభుత్వం నీరు, విద్యుత్ సరఫరా చేయవలసిదిగా అర్థించారు. ముఖ్యమంత్రి అందుకు అంగీకరించారు.

శ్రీ రఘురామయ్య

హైదరాబాదు, జూలై 14: కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య రేపు రాత్రికి విమానంలో హైదరాబాద్ వస్తున్నారు. ఎల్లుండి ఇక్కడ ఉండి రాత్రికి ఢిల్లీ వెడతారు. లేక్‌వ్యూ ప్రభుత్వ అతిథి భవనంలో ఆయన బస చేస్తున్నారు.

(3 వ కాలం తరువాయి)

వేశారు. ఆరోజు రిర్పు వారు ఇస్తే, ఆగస్టు 11న గోదావరి తగాదాను గూర్చి బచావత్ సంఘం విచారించడానికి ఆంధ్రప్రదేశ్‌కు లభ్యంతరం లేకపోవచ్చు.

ఏ వ్యవహారములోనైనా ఆంధ్రప్రదేశ్ న్యాయమైన హక్కులకు భంగం ఎవ్వరు కలిగించినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహించే స్థితిలో లేదు. న్యాయంగా, రాజీ మాటలకు వారు విరోధంగ లేరు, ఉండరు. అయితే నేనే అంతా మొదటి నుంచి మనకు మహారాష్ట్ర, మైసూరు నుంచే వస్తున్నవి. జల విద్యుత్కేంద్రాలు మంజూరు చేసిన పోచంపాడు పూర్తి పథకానికి గూడా మహారాష్ట్ర మొదటి నుంచీ బేసబుగా అడ్డుపడుతోంది.

బహుశః కేంద్రమంత్రి న్యా. బచావత్ సంఘంలో సంబంధం లేకుండా కాంగ్రెసు ముఖ్యమంత్రుల మధ్య రాజీ యత్నించవచ్చు. లేదా రాష్ట్రాలకంగా కొన్ని పనులకు ఒకరికొకరు అడ్డు పడకుండా అనవచ్చు. వారు ఏ సలహా ఇచ్చినా ఆంధ్రప్రజల హక్కులకు గోదావరి జలాల తేలాయింపులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్యాయం జరగనివ్వదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు.

ముఖ్యమంత్రి ఈనెల 18న ఢిల్లీ వెడుతున్నారు. వారితో పాటు అడ్వకేట్ జనరల్ శ్రీ రామచంద్రారెడ్డి, గవర్నమెంటు ప్లీడరు శ్రీ దంటు వెంకట్రప్పయ్యశాస్త్రి చీఫ్ ఇంజనీరు శ్రీ భగవతులు గోపాలకృష్ణమూర్తి గూడా ఆనాటికి ఢిల్లీ చేరుకుంటారు.



తిరుమలను భూతల స్వర్గం చేయటానికి సన్నాహాలు

(స్వకీయ విలేకరి)

తిరుమల, జూలై 15: ఏడు కొండల స్వామి శ్రీ వెంకటేశ్వరుడు వేంచేసి వున్న తిరుమలను భూతల స్వర్గంగాతీర్చి దిద్దటానికి త్వరలో సన్నాహాలు ప్రారంభం కానున్నాయి.

ఆదర్శప్రాయమైన యాత్రా స్థలంగా తిరుమలను తీర్చి దిద్దటానికి సంబంధించిన బృహత్పథకాన్ని పరిశీలించి చర్చించే నిమిత్తం తిరుమల తిరుపతి దేవస్థానంవారు ఏర్పాటు చేసిన సదస్సు యిందుకు కావలసిన అనేక సిఫార్సులు చేసింది.

సదస్సులో పాల్గొన్న దాదాపు 25 మంది ప్రతినిధులు అయిదు బృందాలుగా విడివిడి తిరుమల అభివృద్ధికి సంబంధించిన వేర్వేరు విషయాలను సవివరంగా పరిశీలించారు.

తిరుమలను అందంగా తీర్చిదిద్దే విషయాన్ని చేపట్టిన మొదటి బృందం దేవస్థానం వారు అడవుల పెంపకం కార్యక్రమాన్ని భారీ ఎత్తున చేపట్టాలని సిఫార్సు చేసింది. నిప్పచ్చరగా వున్న ప్రాంతాలలో విశాలమైన ఉద్యాన వనాలను పెంపొందించాలనీ సర్వత్ర పాసువుల్లో మహా వృక్షాలను పెంచాలనీ, ఇందుకు, తిరుమలలో వర్షాలు అధికం కావటానికి కూడా దోహదం బలుగుతుందనీ ఈ బృందం అభిప్రాయ పడింది.

తిరుమల అడవుల్లో అనుమతి లేకుండా చెట్లు, కొట్టటాన్ని దేవస్థానం నిషేధించాలనీ, తిరుమల వాసుల వంట చెరుకు అవసరాల నిమిత్తం స్వంత అడవులను కొట్టేబదులు దేవస్థానం వారు కట్టెలను దూర ప్రాంతాలనుండి తెప్పించే ఏర్పాటు చేయాలనీ ఈ సంఘం సూచించింది.

ఆరోగ్య వ్యవహారాలను పరిశీలించిన బృందం తిరుమలను ఏరి శుభ్రంగా వుంచటానికీ, అంటు వ్యాధులకు దుర్భేద్యం చేయటానికీ పరుసరాలను అనేక చర్యలను సూచించింది. ఈ బృందం ముఖ్యంగా స్వామివారి ప్రముఖ పుష్కరిణిని అధునికం చేసి సదా నిర్మలజలాలతో నిండివుండేటు, మాదలమారా అన్ని విషయాన్ని సవివరంగా పరిశీలించింది. పుష్కరిణి జలాలను అప్పుడప్పుడు ఖాళీ చేసి అడుగుబాగాన పేరుకునే పాచి, నాచు మున్నగు వాటిని తొలగించాల్సిన అవసరాన్ని ఈ బృందం పరిశీలించింది. ఈ విషయంలో పరిసర, వాతావరణ పరిరక్షణకు సంబంధించిన జాతీయ పరిరక్షణ సంస్థ సహాయాన్ని అర్థించవలసిందని ఈ బృందం దేవస్థానాన్ని కోరింది.

స్వామి దర్శనం చేసుకునే భక్త కోటి నిమిత్తం క్యూ ఎలా ఏర్పాటు చేయాలన్న విషయాన్ని పరిశీలించిన బృందం క్యూ ఏర్పాటుకు ఇప్పుడు నిర్మయించిన స్థలమే బాగున్నదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. క్యూ ఏర్పాట్ల నిమిత్తం ఒకటి రెండు యితర స్థలాలను కూడ పరిశీలించటం జరిగింది కాని వాటివల్ల ఇబ్బందులే ఎక్కువని అభిప్రాయ పడటం జరిగింది.

భక్తులు క్యూలో త్వరిత గతిన కదల

(మిగతా 2 వ పేజీలో)

భార్యను చంపినందుకు భర్తకు, మరదలికి మరణశిక్ష

నాసిక్, జూలై 15: చేతబడి చేస్తున్నదనే అనుమానంతో శ్రీమతి సుభాంగి సోహోనిని హత్యచేసిన నేరానికి ఆమె భర్త అశోక్ సోహోని, అతని సోదరి కుమారి విజయ సోహోనిలకు జిల్లా సెషన్సు జడ్జి శ్రీ ఎం. ఆర్. వయకర్ మరణశిక్ష విధించారు.

ఈ నేరాన్ని ప్రోత్సహించిన నేరానికి శ్యాంసోహోని, శశికాంత్ ఘర్‌ఫరేలకు రెండేసి సంవత్సరాల కఠినశిక్ష విధించారు. మరో 6 గురిని నిర్దోషులుగా భావించి విడుదల చేశారు. గత జనవరి 14న శ్రీమతి సుభాంగిని ఆమె భర్త లోయంతా నిర్దాక్షిణ్యంగా కొట్టాడు. ఆమె వద్ద ఏదో మంత్రంవున్న సూత్రం వున్నదని, అది ఇమ్మని వేధిస్తూ బాదాడట. ఆ దెబ్బలకు అర్ధరాత్రి ఆమె మరణించింది. అయితే సహజంగానే దహనమయిందని అతను ఒక సర్టిఫికేట్ సంపాదించి మరునాడే దహనం చేశాడు.

ఈ కేసు విచారణకు క్రమేపి ఆటంకం కలుగుతూ వచ్చింది. ఇందుకు కారణం కుమారి విజయసోహోనికి పూచీదారు రావడమే.

అశోక్ ప్రభుత్వ రవాణా సంస్థ ఉద్యోగి. అతని సోదరి ప్రాథమికోపాధ్యాయిని.

రాజధానికి పి. వి. రావు

హైదరాబాద్, జూలై 15: [illegible] రాష్ట్ర [illegible] పి. వి. రావు నియామకం [illegible] ఢిల్లీనుండి [illegible] హైదరాబాదు వచ్చారు.

అపోలో-సోయూజ్ ఢిల్లీలో గోచరం

కేప్ కానవెరాల్ (ఫ్లారిడా). జూలై 15: ఒక దాని వొకటి కలసిపడిన అపోలో—సోయుజ్ వ్యోమ నౌకం శ్రేణిని న్యూఢిల్లీ, టోక్యో తదితర అనేక ప్రపంచ రాజధానులలో మామూలు కంటతో చూడవచ్చును.

ఆకాశంలో మూడు, నాలుగు నిమిషాలపాటు వెలుగులు ఒకటి కనిపిస్తుంది. అపోలో, సోయూజ్‌ల లోపలి ఉపరి తలాలపై సూర్య కిరణాలు పడి ప్రతిఫలించడంవల్ల ఈ వెలుగులు చారలు కనిపిస్తుంది.

వ్యోమ నౌకల శ్రేణి వాయవ్య దిక్కు నుండి ఆగ్నేయ దిక్కుకు ప్రయాణం చేస్తున్నట్లు కనబడుతుంది.

రికార్డులు దిద్దిన గుమాస్తా తొలగింపు: కరణం, మునసబుల సస్పెన్షన్

రాజమండ్రి, జూలై 14: భూకబ్జాలు [illegible] కరణాలు [illegible] ఏ. [illegible] ఏలూరు [illegible] 9 గ్రామాలు చెందిన 25 మంది [illegible] రికార్డులు తప్పుడుగా దిద్దిన మార్పులు చేసిన నేరానికి రామచంద్రాపురం తాలూకా [illegible] రోడ్డు పిడిఎస్ గుమాస్తాను ఉద్యోగం నుండి తొలగించారు. మరికొన్ని గ్రామాల మునసబులను, ఒక గ్రామ కరణాన్ని సస్పెండు చేసినట్లు కూడా తెలిసింది. (స్వ.వి.)

మెడికల్ ఎంట్రెన్సుకు శిక్షణ
హిందూ కళాశాల అభివృద్ధి సంస్థ, గుంటూరు
ఆధ్వర్యమున హిందూ కళాశాల ఆవరణలో
మెడికల్ ఎన్‌ట్రెన్స్ పరీక్షా బోధనా విధానములో
నిపుణులు, అనుభజ్ఞులైన అధ్యాపకులచే
తెలుగు-ఇంగ్లీషు మీడియంలో శిక్షణ
అడ్మిషన్లు-15-7-75 నుండి
క్లాసులు-20-7-75 నుండి
వివరములకు:
ఆర్గనైజర్,
హిందూ కళాశాల అభివృద్ధి సంస్థ
శ్రీ సదన్, కొత్తపేట, గుంటూరు-1
ఫోను: 20650
గమనిక:— హాస్టలు వసతి కొద్దిమందికి మాత్రమే.

శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ ఇన్సూరెన్స్ అధ్వర్యమున సోషియలిస్టు యూనియన్ జర్మన్ ప్రజాతంత్ర గణరాజ్యం, పోలాండ్, జెకోస్లావేకియా, హంగరీ, జర్మనీ, ఫ్రాన్సు, ఇటలీ, ఇంగ్లండు, ఇరాన్ దేశాలలో 18.6.75 నుండి నెలరోజులు నిర్వహించి 15.7.75 స్వదేశానికి తిరిగివచ్చునందర్భమున

గుంటూరుజిల్లా నిలకల్లు కాపులకు శ్రీ పొట్టి రామయ్యగారి దత్తుకుమార్లు
శ్రీ పొట్టి లక్ష్మణ శ్రీమతి పొట్టి విజయలక్ష్మి గార్లు
'కేబిన్-క్రూయిస్' సర్వీసులు సుధా ఎంటర్‌ప్రైజెస్ P. No. 186.
నూతన్ పూర్వపు పూర్ణ శుభాకాంక్షలు
సుధా ఎంటర్ ప్రైజెస్, బస్టాండు జాలపులీ మార్టు, లక్ష్మీ మృగవతి సెన్ బ్రోకర్సు
నిలకల్లు నిలకల్లు

ప్రత్తి ఉత్పత్తిదారులకు శుభవార్త
మావద్ద సువిన్, వరలక్ష్మి, గిజా 7 రకములు నాణ్యమైన విత్తనములు సరసమైన ధరలకు దొరుకును.
గుజరాత్ గవర్నమెంటువారి అనుమతి పొందిన రకములు. మీకు కావలసిన రకములకు మావద్దకు వచ్చిన అన్ని వివరములు తెలియగలవు.
దొరకు చోటు:
పద్మశింగ్,
C/o ధరణి కాటన్ ఇండస్ట్రీస్, గణపవరం
(వయా) చిలకలూరిపేట, గుంటూరు జిల్లా.

25 రజతోత్సవ చిత్రాల ఇండియన్ ట్రాజిడి కింగ్

95% అవార్డులు పొందిన ఎవర్‌గ్రీన్ హీరో. నాడు తమిళనాడు "మధురై" చింతామణి థియేటరులో 64 వారాలు ప్రదర్శించబడి 23 సం.ల తర్వాత ఒక సం. ప్రదర్శించబడుచు చి తరంగంలో అత్యధిక కలెక్షన్లు వసూలుచేసిన "దేవదాసు" రాజధానిలో ఇంత వరకు విడుదలయిన అన్ని చిత్రాలకన్న అత్యధిక కలెక్షను వసూలు చేసిన "దసరాబుల్లోడు" తెలుగులో ఒకేథియేటరులో 370 రోజులు ప్రదర్శింపబడ్డ "బాలరాజు" అమెరికా, రష్యా అప్పనాలందుకున్న ఏకైక భారతీయ నటుడు అమెరికావెళ్లి ననయువసుడై, నేటినుంచి
"మహాకవి క్షేత్రయ్య"
గా నటింపబోయున్న శుభసందర్భంలో అడుగడుగు మా శుభాకాంక్షలు తెల్పుతూ, నిజమయిన అభిమానులు అభినందనలు తెలుపుతూ
ఇట్లు
ఏ. ఎన్. ఆర్. కల్చరల్ అసోసియేషన్,
న్యూ రోడ్, రాజావారితోట, గుంటూరు-520001 (ఆం. ప్ర.)

అమ్మకము

ఆషాఢ మాస సందర్భముగా 10-7-75 నుండి 10.8.75 వరకు డబుల్‌కాట్ 100 మంచములకు పరిపడ సన్‌గ్లాస్ ఫ్రీసెస్, రూ. 2,500/—లకు లభించును. సింగిల్ కాట్ 100 మంచములకు పరిపడ సన్‌గ్లాస్ ఫ్రీసెస్ రూ. 2,000/—లకు లభించును. ఫర్నీచరుకు అవసరించు సన్‌గ్లాస్ ఫ్రీసెస్ తగ్గింపు రేట్లలో అమ్మబడును. నవరంగ్ ఇంద్రస్ట్రీస్, నవరంగ్‌టూకీసు వద్ద, విజయవాడ—2. ఫోన్: 74919.

అమ్మకము

చిత్తూరు, నెల్లూరు, అనంతపూర్, కడప, కర్నూలు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం, ఖమ్మం, వరంగల్, హైదరాబాదు జిల్లాల ప్రజలకు గొప్ప అవకాశము. సన్‌గ్లాస్ ఫ్రీసెస్, స్పెషల్ ఫ్రీసెస్ అతితక్కువ రేట్లలో అమ్మబడును. కృష్ణా ట్రేడింగ్ కంపెనీ, 87/91 దేవరాజులుదారి వీధి, మురళీకృష్ణదాస్‌రోడ్, మద్రాస్—3.

లాడేపల్లిగూడెం మునిసిపాలిటి

టెండరు నోటీసు

Roc. No. 549/75 F1, dt. 10—7—75

1975—76 సం.రంలో లాడేపల్లిగూడెం మున్సిపాలిటీకి అవసరమగు, కప్పు రెన్నీ వస్తువుల, పెస్ట్‌సైడ్సు, కొబ్బరినూనె మరియు 501 (½) బాల్‌సోపులు సప్లయి చేయుటకు గాను సీల్డు టెండర్లు, దిగువ సంతకముదారునకు 30—7—75 తేదీ సాయంత్రం గం. 4.00 ల వరకు అందునట్లు కోరబడుచున్నవి. సదరు టెండరులు అదే రోజు సాయంత్రం గం. 4.30 ని. లకు మునిసిపల్ ఫీసులో బహిరంగ టెండరుదార్ల సమక్షములో తెరువబడును.

టెండరు షెడ్యూలు ఫారములు కావలసిన వారు రు. 10.40 సైనల మొత్తమును 29.7.75 తేదీ వరకు మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములు ఆఫీసు పనివేళలు లోపలందు తెలుసుకొనవచ్చును.

(సం) సి.హెచ్. సత్యనారాయణసింగ్, కమిషనరు మరియు స్పెషల్‌ఆఫీసరు.

శాతవాహన కళాశాల,

విజయవాడ

పేరి శలవుల అనంతరం తేది 10.7.75 నుండి కళాశాల తెరువబడినది. మొదటి సంవత్సరం ఇంటర్మీడియెట్, బి. ఏ. బి. ఎస్‌సి., బి. కాం. తరగతులలో చేరుటకు దరఖాస్తులు ప్రిన్సిపాల్‌గారికి పంపవలెను. దరఖాస్తు పారం ఖరీదు రు. 5—00లు. పోస్ట్‌ద్వారా పంపవలసిన రు. 5—25లు ఎం. ఓ. ద్వారా పంపవలెను. ఈ క్రింది గ్రూప్‌లలో బోధన జరుగును.

ఇంటర్మీడియెట్ (1) ఫిజికల్ సైన్సు, బయాలజీ లేక లెక్కలు, ఇంగ్లీషు, తెలుగు మీడియంలలో (2) ఎకనామిక్స్, సివిక్స్—కామర్సు లేక హిస్టరీ (3) హిస్టరీ, సివిక్స్—తెలుగు లేక హిందీ— తెలుగు మీడియం మాత్రం. పార్టు II లో తెలుగు హిందీలతో పాటు సంస్కృతము కూడా గలదు.

బి. ఏ. (1) హిస్టరీ — పాలిటిక్స్—ఎకనామిక్సు లేక తెలుగు లేక హిందీ.

బి.ఎస్‌సి., (1) జాలజీ—బాటనీ కెమిస్ట్రీ (2) బాటనీ, జాలజీ, కెమిస్ట్రీ (3) లెక్కలు, ఫిజిక్సు, కెమిస్ట్రీ (4) ఫిజిక్స్—లెక్కలు, కెమిస్ట్రీ—ఇంగ్లీషు మీడియం మాత్రమే.

బి.కామ్. తెలుగు ఇంగ్లీషు మీడియంలలో బోధనజరుగును.

ప్రిన్సిపాల్

పేరు మార్పు

జి. ఒ. ఎం. ఎస్. నెం. 925 హోంశాఖ (పోలీస్)శాఖ, తేది 27.6.75 ప్రకారము మేము బర్లా (Barla) వెంకటేశ్వర్లు, తండ్రి పుల్లయ్య వయస్సు 61 సం.లు. రిటైర్డు టవున్ ప్లానింగ్ ఓవర్సీర్, రాజమండ్రి—1. నివాసము డోర్ నెం 36—363—4. ఇన్నీస్‌పేట, రాజమండ్రి—2 టవున్ పోలీసు స్టేషన్, రాజమండ్రి తాలూకా, తూ. గో. జిల్లా, యిందు మూలముగా నా పుట్టిన పేరును బర్లా వెంకటరావుగా మార్చుకొంటున్నట్లు అందరికీ తెలియజేయుచున్నాను.

బర్లా వెంకటేశ్వర్లు,

శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి

ఆర్ట్స్ & సైన్సు కాలేజి

దాతలకు హెచ్చరిక

పశ్చిమ గోదావరి జిల్లా నెలుగుండెం (కృష్ణ మండలం) శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజి గత సంవత్సరం 1974 ఆగస్టులో మాతృమముగా ప్రారంభించినారు. హాస్టలు యింకా ఏర్పాటుచేయలేదు.

కొంతమంది వ్యక్తులు దొంగ రశీదు బుక్కులు, మేరర్లు ప్రీటు చేసుకుని విరాళములు వసూలు చేయుచున్నట్లు తెలియవచ్చినది. మేము విరాళములు నిమిత్తం ఎవరినీ నియించుటలేదు. గాన అట్టి వారికు విరాళములు యివ్వవద్దని తెలియజేయుచున్నాము.

(సం.) కొట్ల వెంకటామయ్య, ప్రెసిడెంటు & కరస్పాండెంటు

2వ స్మాల్ కాజెస్ కోర్టు,

మద్రాసు.

S. C. No. 80 of 1975

మె. స్టీల్ అండ్ అల్లైడ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్— వాది.

మె. వెల్డన్ ఇంజనీరింగ్ వర్క్స్, కాన్వెంటు వీధి, విజయవాడ—1 (ఎ.పి.) — ప్రతివాది.

రు. 557 మరియు ఖర్చులు ప్రతివాది నుండి రాబట్టుకొనుటకై దాఖలు చేసిన పై దావా 27.7.75 కు ప్రతివాది హాజరు నిమిత్తం వాయిదా వేయబడినది. ప్రతివాది హాజరుకానిచో పరోక్షంలో తీర్మానించబడును.

మె॥ వి. ఎమ్. రాజులు & ఏ. ఆర్. రాజమాణిక్యము. వాది తరపు అడ్వకేట్లు.

ఆంధ్రా యూనివర్శిటీ

నోటిఫికేషన్

ఇందుమూలముగా పరీక్షల అధ్యక్షులకు తెలియవర్చడమేమనగా బి. ఏ. (ఎల్. ఎల్.) డిగ్రీ కోర్సులకు సంబంధించి పొలిటిక్స్ అనగా 1976 మార్చి / ఏప్రిల్‌లో పర్యవేక్షించబడిన పరీక్షలనుండి ఆమల్లోకి రానిది.

పై పేపరుకు సంబంధించిన మార్పు చేసిన క్రొత్త సిలబస అప్పి అమలుకు కళాశాల ప్రిన్సిపాల్‌కు పంపబడినది. మరియు ఏటిని కావలసినవారు అమలుకు కళాశాల ప్రిన్సిపాల్‌నుండిగాని లేక రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్శిటి, వాల్తేరు వారినుండి అభ్యర్థనపై పొందవచ్చును.

(సం) ఎం. గోపాలకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్

యూనివర్శిటి ఆఫీసు, వాల్తేరు, తేది 3-7-75

Endt.No. L4/1536/74 Dt.3-7-75

నిజమైన మజా మరియు రుచి కావలసినవారికి

గొప్ప పానీయములు

లంబాడి & స్పోర్ట్స్

బ్రాండ్

బ్రాందీ, విస్కీ, జిన్ & రమ్

★

తయారుచేయువారు :

కమల్ వైనరీస్, సరూ నగర్, హైదరాబాద్.

సోల్ డిస్ట్రిబ్యూటర్సు : శ్రీదేవి వైన్స్,

బాలా నగర్, హైదరాబాద్. ఫోన్: 77193

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము (ప్రజాపనులశాఖ)

నీటిపారుదల శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము—నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

ఎల్ టెండరు నోటీసు నెం. 4/1975-76 కు సవరణ

పని పేరు :— నెల్లూరు జిల్లా, ఉదయగిరి తాలూకా, గండిపాళెం గ్రామ సమీపమున జిల్లా పేరుకు అడ్డముగా నిర్మించవున్న రిజర్వాయరుకు సిల్ వే కాల్వలను నిర్మించుట.

	పాత తేది	సవరించినది
1. టెండరు తీసుకొను తేది	15—7—1975	31—7—1975
2. టెండరు దస్తావేజులు అమ్మకము తేది	8—7—1975	28—7—1975
3. టెండర్లు బిడ్ తీసుకొనుటకు ఆఖరు తేది	11—7—1975	24—7—1975

(సం) బి. వి. రెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీరు, నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

DIPR No. 826/Advt/75

సాఫ్ట్‌కోక్ ధర పెంచరాదని

ప్రభుత్వ నిర్ణయం: పంత్ వివరణ

న్యూఢిల్లీ, జులై 15: బొగ్గుగనుల పక్క అమ్మే సాఫ్ట్‌కోక్ ధర మార్చరాదని భారత ప్రభుత్వం నిర్ణయించినట్లు విద్యుచ్ఛక్తి బొగ్గుశాఖమంత్రి శ్రీ కె. సి. పంత్ ప్రకటించారు. ఈ ధరను 1974 మే లో టన్ను రు. 86 గా నిర్ణయించారని, ఇప్పుడు కూడా దాని ధరలో మార్పు లేదని ఆయన అన్నారు.

జులై 1 నుంచి ముడిబొగ్గు ధర సగటున టన్ను రు. 17.50 పెంచడం జరిగింది. తక్కువగ్రేడు బొగ్గునుంచి సాఫ్ట్‌కోక్ తయారు చేస్తారు. బొగ్గు ధర పెరిగిన కారణంగా కోక్ ధర కూడా టన్ను రు. 40 పెరుగు తుంది.

అయితే ఇది నిత్యావసర వస్తువు గనుక దీని ధర పెంచరాదని ప్రభుత్వం నిర్ణయించింది. ఉత్పత్తి ధర పెరిగినందున వచ్చే రు. 16 కోట్ల భారాన్ని గనులవారే భరించవలరని తీర్మానించింది.

కోక్‌కు గిరాకీ పెరిగినందుకు 1975—76 లో దీని ఉత్పత్తిని 37 లక్షల టన్నులకు పెంచడం జరుగుతుందని కూడా ప్రభుత్వం ప్రకటించింది. 1974—75 లో దీని ఉత్పత్తి 28 లక్షల టన్నులుమాత్రమే.

ఉత్పత్తి పెంచడమేకాక, విద్యుత్ కర్మాగారాలకు బొగ్గు సరఫరాకు ప్రాధాన్యం ఇవ్వనట్లుగానే, దీని రవాణాకు కూడా కొంత ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది అని మంత్రి వివరించారు.

కిరసిన్ వగైరా ధరల హెచ్చింపునకు కారణం

నూనె శుద్ధికర్మాగారాలు బాగా నష్టపోతున్న కారణంగా డీసెల్, కిరసిన్ నూనె ధరలు కొద్ది గా పెంచడం తప్పనిసరి అయిందని కేంద్రపెట్రోలియం రసాయనాలశాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయా అన్నారు.

గత సెప్టెంబరు నుంచి ముడిచమురు ధరలు బాగా పెరిగినప్పటికీ కిరసిన్, డీసెల్ నూనెలు, వంట గాను ధరలు బాగా పెంచాలని నూనె ధరల సంఘం పిర్యాదు చేసినా, ఆ సూచన మేరకు వాటి ధరలు పెంచడం భావ్యం కాదని ప్రభుత్వం భావించిందని శ్రీ మాలవీయా అన్నారు.

కిరసిన్ పంపిణీపై పర్యవేక్షణను ఎక్కువ చేసి వినియోగదార్లకు దానిని కంట్రోలు ధరకు లభించేట్లు చేయడం సాధ్యమేనని ఆయన చెప్పారు. మారుమూల ప్రాంతాలలో ప్రజలు దీనికి బ్లాకుమార్కెటు ధర చెల్లిస్తున్నారని తమకు తెలుసునని, దానిని అరికట్టేందుకు అన్నివిధాల ప్రయత్నించగలమని ఆయన అన్నారు.

వర్షాల కోసం రైతుల ప్రార్థన

కర్నూలు, జులై 14: ఇక్కడ కర్నూలు కురవనందువల్ల, రైతులు నిరుత్సాహపడుతున్నారని, ముఖ్యంగా డోన్, పత్తికొండ ఆదోని, ఆలూరు తాలూకాల్లో ఎర్రమన్ను భూముల రైతులు మరీ నిరాశపడుతున్నారని జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎన్. లక్ష్మీకాంతరెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

వర్షం కురిసే సేనూలు ఈ తాలూకాల్లో పయనిస్తున్నా గట్టిగా ఏనే గాలులవల్ల అవి తరలిపోవడమే, వర్షాలు శూన్యమయ్యాయని నిత్యనాలు వాటడానికి రైతులు వర్షంకోసం భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నారని ఆయన అన్నారు.

పర్మిటు లేని 8 లారీల పట్టివేత

అనంతపురం, జులై 14: ఆంధ్రప్రదేశులో రొంగతనంగా తిరుగుతున్న ఎనిమిది కర్ణాటక రాష్ట్రం లారీలను ట్రాన్స్‌పోర్టు అధికారులు పట్టుకున్నారు. ఈ లారీలనుండి సున్నపురాయి కింద రు. 6314 వసూలు చేశారు.

ఆకస్మిక తనిఖీ విభాగానికి చెందిన శ్రీయుతులు సి. ఎస్. వెంకట రమణబాబుయు టి. వెంకటరావు ఈ లారీలను పట్టుకున్నారు. (స్వ. వి.)

నూనెమిల్లు యజమానుల నిర్బంధం

ఇండోర్ జులై 15: మధ్య ప్రదేశ్‌లో ఒక పెద్ద నూనె మిల్లుకు చెందిన రజనీ, బదర్స్ తాలూకు నలుగురు బాగస్వాములను రక్షణ నిబంధనల కింద నైపా నట్టం కింద అరెస్టు చేసినట్లు జిల్లా మేజిస్ట్రేటు శ్రీ ఎస్. కె. సూద్ జారీ చేసిన ఒక ఉత్తరువు పేర్కొన్నది.

నూనె మిల్లుపై అర్ధరాత్రి జరిపిన దాడిలోను, సోదాలోను అధికారులు, బాతాకు ఎక్కని నూనెను పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకున్నారు. ఈ సరుకు విలువ రూ.2. 5 లక్షల పైగా మదింపు చేయబడింది.

పప్పుధాన్యాల పట్టివేత

భాండ్య జిల్లా అధికారులు, జిల్లాలో పలుగురు వ్యాపారస్తులను రక్షణ నిబంధనల కింద అరెస్టు చేసి బాతాకు రాసట్టి అక్రమంగా నిలవచేయ బడినట్టి పప్పు ధాన్యాలు,నూనెలు ఎక్సుల్ సైజు పుస్తకాలు మొత్తం రు.4. 25 లక్షల విలువగల వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

ఆహార, రెవిన్యూశాఖల అధికారులు, రెండు పుస్తకాల డిపోలనుంచి 1830 క్వింటాళ్ల పప్పుధాన్యాలు, 14191 ఎక్సుల్ సైజు పుస్తకాలను ఒక నూనె మిల్లుసుంచి కొంత మానెను పట్టుకున్నారని యిక్కడికి అందిన అధికార వార్తలను బట్టి తెలియవచ్చింది. ఈ వస్తువులు బాతాకు ఎక్కనివని చెప్పబడుతున్నది.

ఈ సంస్థల యజమానులను అరెస్టు చేశారు.

అళ్లగడ్డ స్టేట్‌బాంకు బాంచి క్రొత్త భవనం

అళ్లగడ్డ, జులై 14: స్థానిక స్టేట్ బాంకు బ్రాంచి కొత్త భవనానికి శాసన సభ్యుడు శ్రీ ఎం. వి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ప్రాంతీయ మేనేజరు శ్రీ మువాదేవన్ సభకు అధ్యక్షత వహించారు. నూనేజరు శ్రీ టి. ఎల్. ఎన్. రావు స్వాగతం చెప్పారు. డా. కె. రామలింగారెడ్డి, శ్రీ ఎ. రామకృష్ణయ్య, శ్రీ ఎస్. వి. చెట్టి ప్రసంగించారు. శ్రీ పి. ఎస్. దస్తగిరి వందన సమర్పణ చేశారు.

పత్రికా స్వాతంత్ర్యంపై విద్యామంత్రి ప్రసంగం

కర్నూలు, జులై 15: పత్రికాస్వాతంత్ర్యం అంటే విమర్శించడానికి పూర్తిగా వీలు ఉండ్డదారులు తొక్కడానికి పత్రికలు పేరే పించకూడదని, దేశంలో ప్రజాశ్రేయస్సుపెంపొందిస్తూ ప్రజలను సంఘటితం చెయ్యడానికి పత్రికలు సాయపడాలని ఇక్కడ 'ఆంధ్ర చరిత' పక్ష పత్రికకు ప్రారంభోత్సవం చేస్తూ విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు అన్నారు.

ప్రాంతీయంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాతినిధ్యం కలిగిస్తూ ప్రజలను విజ్ఞానవంతులుగా తయారు చెయ్యడం విద్య పత్రికలు ప్రధానలక్ష్యంగా పెట్టుకోవాలని మంత్రి సూచించారు.

చిన్న పత్రికలు వెలువర్చే జిల్లాలలో నెల్లూరు ప్రథమస్థానం వహిస్తున్నదని, అక్కడ 46 పత్రికలు వుండగా కర్నూలులో రెండు పత్రికలు మాత్రమే వుండటం చాలా నిరుత్సాహంగా వుందని ఆయన అన్నారు.

'దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రజలు స్వాతంత్ర్యాని అపార్థం చేసుకున్నారు. కొందరు బుద్ధులు పెడత్రోవలు పట్టారు. అందుచేతనే శిష్యుడు అత్యవసర పరిస్థితి ప్రకటించవలసివచ్చింది. ప్రధాని ప్రకటించిన 20 సూత్రాల పథకం ఈ అత్యవసర పరిస్థితిలో ఏ అడ్డంకులూలేకుండా నిర్వహించడానికి వీలవుతుంది అంటూ ప్రధాని కార్యక్రమానికి ఆయన హర్షం వెలిబుచ్చారు.

ఆళ్లగడ్డలో డిగ్రీ కాలేజీ స్థాపన ప్రజలు క్రమేసం రు. 3 లక్షలు నిధిని సేకరించినప్పుడే జరుగుతుంది. అనంతపురం జిల్లా కదిరిలో ఒక కాలేజీ స్థాపించారు. ఇప్పుడూరాష్ట్రంలో మరో హోం డిగ్రీ కాలేజీ స్థాపించే ఉద్దేశ్యం లేదు' అని ప్రజల విజ్ఞప్తిని పురస్కరించుకుని ఆయన సమాధానం యిచ్చారు.

సభకు శాసనసభ్యుడు శ్రీ ఎన్. పి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు సి. సి. తిమ్మారెడ్డి, పి. రహీంఖాన్, డా. కె. ఆర్. వెంకట్రాద్రి ప్రసంగించారు. 'ఆంధ్ర చరిత' సంపాదకుడు శ్రీ ఎస్. సంజీవరెడ్డి స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా ప్రముఖ శిల్పకారుడు శ్రీ డి. బాలవీరాచారి సన్మానింపబడ్డారు. (స్వ. వి.)

గుంతకల్లు లయన్స్‌క్లబ్

గుంతకల్లు, జులై 14: స్థానిక లయన్స్ క్లబ్‌కు ఈ క్రింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడు శ్రీ వి. చంద్రశేఖరుడు, ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాము, వి. వి. రంగయ్య, డా. వి. ప్రభాకర్, కార్యదర్శి శ్రీ వి. దేవేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి శ్రీ యం. వి. జోగారావు, కోశాధికారి శ్రీ వి. లక్ష్మీనారాయణచెట్టి, టామర్ శ్రీసిపల్‌చంద్ జైన్, డా. వి. సుబ్బరాయుడు శ్రీయుతులు ఆర్. రామచంద్రగౌడు, ఎస్. రాధాకృష్ణ, పత్తి శ్రీనివాసులు, బారువా, డి. నారాయణ, హెచ్. లక్ష్మణ రావు, ఎ. బలరాం, పి. రామయ్యసెట్టి, డా. కె. గోపాల్ డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు.

కామరాజ్ జన్మదినం: ప్రముఖుల శుభాకాంక్షలు

మదరాస్, జులై 15: పాత కాంగ్రెస్ నాయకుడు శ్రీ కె. కామరాజు జన్మ దినోత్సవ సందర్భంలో తమిళనాడు పాతకాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ పి. రామచంద్రన్, జిల్లా పాత కాంగ్రెస్ సంఘాల కార్యకర్తలు ఆయనను కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.

జబ్బుపడి కోలుకుంటున్న శ్రీ కామరాజును డి. ఎం. కె. పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎరా చెజియన్ గూడా దర్శించి శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ కామరాజుకు శుభాకాంక్షలు తెలుపుతూ సందేశాలు పంపినవారిలో తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా, కేంద్ర పరిశ్రమలు, సౌర సరఫరాల శాఖమంత్రి శ్రీ టి.వి. పయు, అన్నా డి. ఎం. కె. కార్యదర్శి శ్రీ ఎం.జి. రామచంద్రన్, మద్రాస్‌లోని సోవియట్ కాన్సుల్ జనరల్ వున్నారు.

రేపు విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం

ఈ బిగువ కేంద్రములలో

1. వినోదా పిక్చర్ ప్యాలెస్	విజయవాడ
వెంకటేశ్వర ఏ.సి.	విజయవాడ
2. నాజ్ అప్సర ఏ.సి.	గుంటూరు
అలంకార్ థియేటర్	గుంటూరు
3. సంగీత్ ఏ.సి.	విశాఖపట్నం
పరమేశ్వరి పిక్చర్‌ప్యాలెస్	విశాఖపట్నం
4. స్వామి టాకీస్	రాజమండ్రి
ఊర్వశి ఏ.సి.	రాజమండ్రి
5. స్వప్న ఏ.సి.	కాకినాడ
దేవి 70 ఎంఎం ఏ.సి.	కాకినాడ
6. రంగ మహల్	నెల్లూరు
7. మినర్వా టాకీస్	విజయనగరం
లక్ష్మి సరస్వతి టాకీస్	విజయనగరం
8. శ్రీనివాసా మహల్	భీమవరం
9. కృష్ణ కిశోర్ టాకీస్	మచిలీపట్నం
రామకృష్ణా టాకీస్	మచిలీపట్నం
10. శ్రీ గోపాలకృష్ణా టాకీస్	ఏలూరు
విశ్వశాంతి థియేటర్	ఏలూరు
11. రత్నా టాకీస్	తెనాలి
వెంకటేశ్వర టాకీస్	తెనాలి
12. వెంకటేశ్వర థియేటర్స్	గుడివాడ
13. శ్రీనివాసా మహల్	శ్రీకాకుళం
14. సత్యనారాయణ పిక్చర్‌ప్యాలెస్ -	అనకాపల్లి
15. వెంకటేశ్వర డీలక్స్‌థియేటర్ -	అమలాపురం
16. పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్	తణుకు
17. రామ తులసీ టాకీస్	తాడేపల్లిగూడెం
18. బాలకృష్ణ సూపర్‌డీలక్స్....	ఒంగోలు
19. శ్రీనివాస మహల్	బాపట్ల
20. బసంత్ టాకీస్	హైదరాబాదు
21. మీరా ఏ.సి.	హైదరాబాదు
22. చిత్రాంజి టాకీస్	సికిందరాబాదు
శోభనా థియేటర్	బాలనగర్
23. అలంకార్ థియేటర్	వరంగల్
రామా టాకీస్	వరంగల్
24. వినోద డీలక్స్ థియేటర్	ఖమ్మంమెట్టు
25. పిక్చర్ ప్యాలెస్	నిజామాబాద్
26. పళని పిక్చర్‌ప్యాలెస్	తిరుపతి
27. ఎం.ఎస్.ఆర్. మూవీలాండ్ -	చిత్తూరు
28. శ్రీరాం 70 ఎంఎం ఏ.సి.....	కర్నూలు
29. రహమతీయ పిక్చర్‌ప్యాలెస్ -	కడప
30. గౌరి సినీకాంప్లెక్స్	అనంతపూర్
31. రాయల పిక్చర్‌ప్యాలెస్	బళ్లారి

సినిమానిర్మాతనించి రు. 1లక్ష కాజేసిన డ్రైవర్ అరెస్టు

బొంబాయి, జులై 15: బొంబాయిలోని ఒ నిర్మాత, స్టుడియో అధిపతివద్ద పనిచేస్తున్న డ్రయివరు ఆతని వద్ద లక్ష రూపాయలకు పైగా లాక్కొని కాకేసి పారిపోయాడు. బొంబాయి పోలీసులు అతన్ని బెల్గాంలో పట్టుకున్నారు. ఈ డ్రయివరు వయస్సు 25 సంవత్సరాలు.

ఇతను బెల్గాంలో ఒక హోటల్లో వుండగా పోలీసులకు పట్టుబడ్డాడు, పోలీసులు అతని సామాన్లను తనిఖీ చేయగా దొంగిలించిన మొత్తంలో కొంత దొరికింది. బెల్గాం వెళ్లముందు అతను వాన్నాళ్ళపాటు బొంబాయిలోని తన స్నేహితుడి ఇంట్లో వున్నాడు. పోలీసులు ఆ స్నేహితుడి ఇంటినికూడా సోదా చేశారు. అక్కడ మరికొంత డబ్బు దొరికింది.

దొంగతనం జరగగానే పోలీసులు బొంబాయి నగరంలో ఆపేరుగల డ్రయివర్లు అందరికోసం అన్వేషణ ప్రారంభించారు. దాదాపు 25 మంది ఆపేరుకలవారు కనిపించారు. వారందరినీ పట్టుకుని ప్రశ్నించగా వారిలో ఒకరు ఈ దొంగ తాలూకా స్నేహితుడి గురించి చెప్పారు. ఆ స్నేహితుడు ఇతను బెల్గాం పారిపోయిన సంగతి తెలిపాడు.

ఉరవకొండలో బలహీన వర్గాలకు రు 3 న్నర లక్షలు

మ. జూరుకై విజ్ఞప్తి

అనంతపురం, జులై 15: ఉరవకొండ పంచాయతి సమితి ప్రాంతంలో అల్పవర్గాలకు, వెనుకబడిన కులాలవారి సంక్షేమానికి రు. 3 లక్షల 58 వేలు మంజూరు చెయ్యవలసిందిగా 136 దరఖాస్తులను పంచాయతీ సమితివారు పంపించారు.

దరఖాస్తులు సహకార సంఘాల అధికారికి, సాంఘిక సంక్షేమశాఖ అధికారికి పంపిస్తూ జిల్లాలు బలహీనవర్గాల సంక్షేమం కోసం ఈ వసులు మంజూరు చెయ్యడం అత్యంత ఆవశ్యకం అని సమితి అధ్యక్షుడు శ్రీ డి. పుల్లయ్య బ్లాక్ డెవెలప్‌మెంటు ఆఫీసరు శ్రీ బి. గోవిందప్ప, శ్రీ రామచంద్రారెడ్డి కోరారు. (స్వ. వి.)

భూతలస్వర్గం

(1 వ పేజీ తరువాయి)

టానికి వీలుగా యాంత్రికంగా సాగిపోయే పలకల ఏర్పాటును కూడా దేవస్థానం వారు పరిశీలించ వచ్చని ఈ బృందం సిఫార్సు చేసింది.

బస్‌స్టాండుల వద్ద యాత్రికుల రద్దీ రోడ్లలో జనసమ్మర్దం మున్నగు విషయాల పరిశీలనను చేపట్టిన బృందం బస్సులో రద్దీని నివారించటానికి, నిలబడే, వేళ్ళాడే పరిస్థితిని తొలగించటానికి ఆదనపుబస్సుల నడపాలని సిఫార్సు చేసింది. పాదచారులు రద్దీ ఎక్కువగా వుండే రోడ్లలో వాహనాల రాకపోకలు నిషేధించబడాలని సూచించింది.

తిరుమలకు బయటివారి రాకడ, తిరుమల వాసులు యితర ప్రాంతాల పాకడలకు సంబంధించిన సమస్యలపై విభిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయబడ్డాయి. తిరుమలలోనిస్థానికులకు హాని చేసే నిర్ణయమేదీ తీసుకోరాదని అభిప్రాయం వ్యక్తం చేయబడింది.

సదస్సుకు అధ్యక్షత వహించిన స్థానిక స్వపరిపాలన శాఖమంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు మాట్లాడుతూ తిరుమల, తిరుపతి దేవస్థానం అంగీకరిస్తే తిరుపతికేంద్రం చేయవున్న పట్టణ అభివృద్ధి సంస్థ క్రిందనే తిరుమలను కూడ చేర్చవచ్చని అన్నారు.

ఆగమ, ఆదితర శాస్త్రాలకూ, సదాచారాలకూ భంగం లేకుండా తిరుమల అభివృద్ధి పథకాన్ని అమలు జరుపుటం జరుగుతుందని, ఆ సందర్భంగా సదస్సులో చేయబడిన సూచనలు అన్నీ పరిశీలించ బడగలవని హామీ యిచ్చారు.

సదస్సు సిఫార్సుల అనంతరం తీసుకోవలసిన చర్యలు ఆలమలు జరిపేందుకు, ఒక ప్రత్యేక నిగాభాన్ని ఏర్పాటు చేయటం జరుగుతుందని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ పి. ఎస్. రాజగోపాలరాజు వెల్లడించారు.

అభివృద్ధి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టే ముందు దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలను ఆహ్వానించి వారి సలహాలను ఆలకించిన మొదటిమత సంబంధి సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమే.

'సుపారి' కత్తికి ఉపయోగించే సరుకు స్వాధీనం

పూనా, జులై 15: సుపారి కత్తికి ఉపయోగించే రంగులుగల దబ్బాలు, ఇతర కత్తి పదార్థాలు బెల్గాంజిల్లా షాపూర్‌వద్ద ఒక సుపారి తయారీదారు ఆవరణలో పట్టుబడినవి.

కొల్హాపూరుజిల్లా ఇచల్‌కరంజీవద్ద ఒక వ్యాపారి 'సువాసిక్ సుపారి' అమ్ముతుండగా మచ్చుకు కొంత సరుకును ఆహారశాఖ ఇన్‌స్పెక్టరు తీసుకువెళ్లి పరీక్షించగా ఈ విషయం బయటపడింది. అనుమతించని రంగు, కోల్—టార్—డై అందులో కలసి వున్నట్లు, కనుగొనబడింది. దాని మీద ఉత్పత్తిదారు ఆరాకితీసి పట్టివేశారు.



శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి బహుముఖ సేవలు

పొలకొల్లు, జులై 14: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, దానశీలి, కళాప్రేముడు, అదేపల్లి సత్యనారాయణమూర్తి నాలుగవ తేదీన మరణించారు.

పొలకొల్లు ప్రాంతం అభివృద్ధిలోను, ఈ ప్రాంతం వ్యవహారాలలోను దాదాపు 50 సంవత్సరాలు ఆయన ప్రముఖపాత్ర నిర్వహించారు. పొలకొల్లు పట్టణంలో కళాశాల ఏర్పాటుకు లక్ష రూపాయలు విరాళం ఇచ్చారు. కళాశాల ఆయన పేరుతో రూపొందింది. పెక్కు సందర్భాలకు ఆయన గుప్తదానం చేశారు.

1927—1931 సంవత్సరాలలో మహాత్మా గాంధి పర్యటనకు వచ్చినప్పుడు శ్రీ సత్యనారాయణమూర్తిగారి ఇంటి వద్ద బస చేశారు.

ఉప్పు సత్యాగ్రహం, వ్యక్తి సత్యాగ్రహం మొదలయిన ఉద్యమాలలో పాల్గొని ఆయన కారాగారానికి వెళ్లారు.

పొలకొల్లు మునిసిపల్ వైస్‌చైర్మన్‌గా పెక్కు సంవత్సరాలు ఎన్నికయి ఎన్నో విధాల పట్టణ అభివృద్ధికి కృషి చేశారు.

బళ్లారి జైలులో ఉన్నప్పుడే డిల్లీలోని కేంద్ర శాసనసభకు ఎన్నికకావడం ఆ రోజులలో పెద విశేషం.

పొలకొల్లు సహకార చక్కెర మిల్లు ఏర్పాటుకు శ్రీ సత్యనారాయణమూర్తి ఎంతగానో పనిచేశారు. పొలకొల్లు పట్టణంలో శ్రీ సత్యనారాయణ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం ఆయన బహుముఖ సేవలకు విదర్శనంగా గోచరిస్తుంది.

మార్కెట్ ధరలు

బంగారం-వెండి ధరలు

విజయవాడ, జులై 15 —

బంగారం తులం	రూ. 605.00
వెండి 1 కిలోగ్

మురుగు పారుదల పనులకు ఈ సాలు కూడా రు. 25 లక్షలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 15 : మురుగు పారుదల పనులకు క్రిందటేడు వరకే, ఈ ఏడాది కూడా మరో రు. 25 లక్షలు. మురుగుపారుదల మండలి మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు అధ్యక్షతన సచివాలయంలో సమావేశమై మంజూరు చేసింది.

అవసరాన్ని బట్టి ఏటా వంతెనలు ముందు నిర్మించవలసి వుంటుందో, జిల్లా మురుగు పారుదల మండలులు నిర్ణయం చేస్తాయి. ప్రతి జిల్లాలో పనుల పురోగతిని గూర్చి మండలిలోని సభ్యులందరికీ మూవరింగ్ మెండింగ్ ఇంజనీర్ నివేదిక సంపాలని తీర్మానించారు.

ఎక్కడైనా పని సరిగా జరగడం లేదని జిల్లా మండలి సభ్యులెవరైనా అనుకుంటే, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు కబురు చేసి, వారిద్దరు వెళ్ళి పని ఎలా జరుగుతోందో చూసి మండలికి నివేదించవచ్చు.

మురుగు పనుల సిబ్బంది గడువు ఇంకో ఏడాది పెంచారు. ఇంతవరకు 6 ఏళ్ళలో రు. 22 కోట్ల విలువ గల పని జరిగింది.

ఇదివరకు వున్న మూడు సర్కిళ్ళు రెండుగా మార్చడమైంది. ఎత్తివేసిన సర్కిల్‌ను గోదావరి బరాజుకు మార్చడమైనది. ఇందువల్ల కొంత సౌదుపు జరుగుతుంది. సిబ్బందికి నిరుద్యోగం వుండదు.

ప్రపంచ బాంకు సహాయం గోదావరి బరాజుకు లభించినందు వల్ల ఈ సిబ్బంది గోదావరి బరాజుకు పోయింది. గోదావరి బరాజు పనికి ఇదివరకు ఒక సర్కిల్ వుంది. ఇప్పుడు రెండవది ఏర్పాటు చేశారు. ఒక చీఫ్ ఇంజనీర్‌ను వేయవలసి వుంది. ఒక సూపరింటెండింగ్ ఇంజనీరును వేస్తున్నారు.

గుంటూరులోని మెకానికల్ డివిజన్‌ను సోమశిలకు బదిలీ చేశారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులైన శ్రీ బెంజారం ప్రణయ జీవన్‌రెడ్డి.

న్యూఢిల్లీ, జులై 15: భారత ప్రభుత్వ సొలిసిటర్ జనరల్‌గా శ్రీ లాల్ నారాయణ్ సిన్హాను మరో మూడేండ్లపాటు రాష్ట్రపతి నియమించారు. జులై 17 నుంచి ఈ నియామకం అమలులోకివస్తుంది.

నిర్మలలో ఆర్. టి. సి. డిపో: ముఖ్యమంత్రి శంకుస్థాపన

ఆదిలాబాదు, జూలై 15 : నిర్మలలో రోడ్డు రవాణా శాఖ డిపోకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు శంకుస్థాపనచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు రోడ్డు రవాణా శాఖ చైర్మెన్ శ్రీ పి. నరసింగరావు అధ్యక్షత వహించారు. రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి ప్రసంగించారు. రోడ్ ట్రాన్సు పోర్ట్ శాఖ జనరల్ మేనేజర్ శ్రీ అజిత్ సింగ్ స్వాగతం చెప్పారు.

ఇక్కడికి సమీపంలోని జిల్లా కాంగ్రెసు కార్యకర్తల శిక్షణ శిబిరానికి ముఖ్య మంత్రి ప్రారంభోత్సవం చేశారు. జిల్లా కలెక్టరు శ్రీ కె. సి. మిశ్రా ముఖ్యమంత్రిని అనుసరించిన వారిలో వున్నారు.

బార్ అసోసియేషన్

ఆదిలాబాదు జిల్లా న్యాయవాదులసమాఖ్య ఏర్పాటు చేసిన సదస్సుకు చీఫ్ జస్టిస్ శ్రీ అవుల సాంబశివరావు అధ్యక్షత వహించారు. శ్రీ పి. శ్రీహరిరావు స్వాగతం చెప్పారు.

న్యాయవాదులు ప్రజల్లో కలసిపోయి ప్రభుత్వ కార్యక్రమాలను అమలువరచడంలో సాయపడాలనికోరిన్ జస్టిస్ అన్నారు. జిల్లాలోగి అన్ని తాలూకాలలోనుంచి న్యాయవాదులు సభకు హాజరయ్యారు.

అబ్కారీ వేలం

ఆగస్టు 26 నుండి సెప్టెంబరు 3 వరకు కల్లు సారాయి దుకాణాల వేలం వేస్తారు. మొదట నిర్మలలో ఆగస్టు 26 నుంచి 30 వరకు' మంచిర్యాలలోసెప్టెంబర్ 1 నుంచి 3వరకు ఈ వేలం పాటలు వెయ్యబడుతాయి. ఈ వేలానికి సంబంధించిన వివరాలు ఎక్సయిజు సూపరింటెండెంటునుంచి పొంద వచ్చునని ఆదిలాబాదు పౌర సంబంధ శాఖ అధికారి తెలియ పరుస్తున్నారు.

సన్నకారు రైతుల అభివృద్ధి

సన్నకారు రైతుల అభివృద్ధి పథకని క్రింద ఆదిలాబాదు జిల్లాలో రు. 51 లక్షలు మంజూరు చేశారు. పంటల ఉత్పత్తిని పెంచడానికి అవసరమయ్య సాంకేతిక సహాయం, నీటిపారుదల, ప్రదర్శనాక్షేత్రాలు గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలకు ఈ మొత్తాన్ని వినియోగిస్తారు.

సన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీ, ద్వారా ఈ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించబడతాయి.

దేశంలో ప్రప్రథమంగా ఆటోమేటిక్ లెటర్ ప్రెస్ ఉత్పత్తి

కొల్హాపూరు, జూలై 15 — తూర్పు జర్మనీ సహకారంతో దేశంలో మొట్టమొదట తయారైన ఆటోమేటిక్ లెటర్ ప్రెస్ నిన్న విడుదలైంది. ఈ ముద్రణాయంత్రం పేరు వోం 11. మెషీన్ ఫాబ్రిక్స్ పోల్‌గ్రాఫ్ (ఇండియా) లిమిటెడ్ అనే ప్రయివేటు కంపెనీ ఈ ముద్రణాయంత్రాలను ఉత్పత్తి చేస్తోంది. ఈ కర్మాగారానికి 20 కోట్ల రూపాయలు ఖర్చయింది. ముద్రణాయంత్రాల ఉత్పత్తిలో ప్రసిద్ధిచెందిన తూర్పుజర్మనీ పోల్‌గ్రాఫ్‌సంస్థ సహకారంతో ఈ కర్మాగారం ఏర్పాటుచేయబడింది. ఈకర్మాగారం సంవత్సరానికి100—150 వోం. 11 ముద్రణాయంత్రాలను ఉత్పత్తి చేయగలదు. ఈ ముద్రణాయంత్రం ఖరీదు లక్ష రూపాయలు దాటవచ్చు. గంటకు 1200 నించి 3600 వరకూ కాపీలను ముద్రించగలదు.

పాపులర్ షూ మార్టు

మా డిస్ట్రిబ్యూషన్లు: బి.ఎస్.సి. (బాటా) సి.యస్.సి. (కరోనా) ట్రాట్, బ్లోప్లాస్ట్, స్వస్తిక్, ఫ్లెక్స్ మరియు లోగడ బి.యస్.సి. (బాటా) మాత్రమే తెలిసి కొరతను అధిగమించి అది గూడా మా డిస్ట్రిబ్యూషన్ గా వచ్చి మా కష్టమర్స్‌కు ఏ ముఖ్యమైన కంపెనీ సరుకు కొరతలేకుండా మా పాపులర్ బ్రాండ్‌తో సహా, మా 57 బ్రాంచీలలోను అందించగలుగుతున్నాము.

కాలేజీల, హైస్కూళ్ల విద్యార్థులకు కావలసిన అన్ని కంపెనీల రకముల జతలు మరియు వర్షాకాలమునకు పనికివచ్చు వాటర్‌ప్రూఫ్ జతలు మా బ్రాంచీలలో దొరుకును.

పై అన్ని కంపెనీల సరుకులను మా కష్టమర్స్ కొనే రోజున తగ్గివున్న రేట్లతోనే, నూటికి రు. 6–60 పైసలు సేల్స్ టాక్స్ వసూలు చేయకుండానే అమ్ముతున్నాము.

మా డీలర్స్‌కు హోల్ సేల్ గా పై కంపెనీల సరుకులన్నీ మా హెడ్ ఆఫీసు నుండి అందించుచున్నాము. గతంలోకన్నా అధికంగా మా కష్టమర్స్ తమ ఆదరాభిమానములను అందించుచున్నారు. అందుకు మా ధన్యవాదములు.

పాపులర్ షూ మార్టు (H.O) విజయవాడ-3.

పోచంపాడు ప్రాజెక్టు నాల్గవ తరగతి ఉద్యోగుల పరిస్థితులు

పోచంపాడు, జులై 14 : పోచంపాడు ప్రాజెక్టులో పనిచేస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగులు తమ కష్టనష్టాలగురించి ముఖ్య మంత్రికి విన్నవించుకున్నారు. ఈ సిబ్బంది సెంట్రల్ అసోసియేషన్ తరపున ముఖ్య మంత్రివద్దకు వెళ్ళిన ప్రతినిధివర్గానికి శ్రీ ఎం. ఎ. సత్తార్ నాయకత్వం వహించారు. శ్రీయుతులు డి. చంద్రయ్య, ఎ. నరసయ్య, కె. దుర్గయ్య మొదలైనవారు ప్రతినిధివర్గంలో వున్నారు.

ఈ సిబ్బందికి సీనియారిటీ విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని ఈ విజ్ఞప్తి ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. బదిలీలు సాధారణంగా ఒక డివిజన్ నుంచి మరొక డివిజన్‌కు జరుగుతూ వుంటాయి. అట్లా ఇంకో డివిజన్‌కు వచ్చిన వారు ఆ డివిజన్‌లో పని చేస్తూన్న వారందరి కంటే జూనియర్లుగా పరిగణింపబడుతున్నారు. ఆఫీసర్ల విషయంలో ఇలా లేదు. సీనియారిటీని దృష్టిలో వుంచుకుని బదిలీ చేస్తారు. డివిజను మారినా సీరి సీనియారిటీ పోదు. ఆ పద్ధతే తమకుకూడా వర్తింపచెయ్యాలని వీరు కోరారు. పర్మనెంటు ఉద్యోగుల సంఖ్యను 140 కి పెంచాలని కూడా కోరారు.

పేదప్రజలకు, తక్కువ ఆదాయవర్గాలకు సంబంధించిన కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు పట్టాలు యిప్పిస్తున్నారు. నాల్గవతరగతి ఉద్యోగులుకూడా ఈవర్గంలో వారే గనక, వారికి పోచంపాడు ప్రాజెక్టు కాలవ క్రింద భూములను పంచిపెట్టాలని ఇక్కడ ప్రభుత్వం నిర్మిస్తున్న క్వార్టర్లను ఈ ఉద్యోగులకు కూడా కేటాయించాలని అర్థించారు.

'చైల్‌మెన్' లకు దారి భత్యము, కరువు భత్యము ఇవ్వాలని, నాగార్జునసాగర్‌లో అటెండరులకు అక్కడ అవసరం లేకపోతే పోచంపాడులో ఉద్యోగవసతి కల్పించాలని, వారి సర్వీసును క్రమబద్ధం చెయ్యాలని ఈ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

ప్రాజెక్టులో వున్న ఆస్పత్రిని అభివృద్ధి పరచడానికి ముగ్గురు డాక్టర్లను వెయ్యాలని, ఈ ఆస్పత్రి రాత్రింబవళ్లు పనిచేసేలా చెయ్యాలని, మందులు సమృద్ధిగా అభించేట్టు ఏర్పాటు చెయ్యాలని ఈ విజ్ఞప్తిలో ముఖ్యమంత్రిని కోరారు.

ఖమ్మం జిల్లాలో విద్యుదీకరణ కార్యక్రమం: కలెక్టర్ ప్రకటన

ఖమ్మం, జులై 15: స్థానిక గ్రామ అభివృద్ధి శాఖ అధికారుల సకాలసీలో విద్యుచ్ఛక్తి ప్రస్తారానికి సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ బి. వి. దీక్షిత్ ప్రారంభోత్సవం చేశారు.

మోటర్లు దొరకని కారణంగా 3 వేల సర్వీసు కనెక్షన్లుకంటె మించి ఇవ్వలేక పోయాయని ఈ సందర్భంగా తమ అసమర్థతని శ్రీ దీక్షిత్ వెలిబుచ్చారు.

సభకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఆర్. భువన సుందరరెడ్డి అధ్యక్షత వహించారు. ఖమ్మంజిల్లాలో 1200 గ్రామాలకు కేవలం 300 గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి ఏర్పాటు వున్నదని, జిల్లాలో 660 మెగావాట్లు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతున్నా గ్రామాలో విద్యుదీకరణ కార్యక్రమం వెనకబడుతున్నదని ఆయన ప్రసంగిస్తూఅన్నారు.

ఈ సంవత్సరం గ్రామీణ విద్యుదీకరణ పథకంక్రింద ఆరు సూత్రాల పథకంలో ఖమ్మంజిల్లాకు రు. 20 లక్షలు ప్రభుత్వం కేటాయించిందని సభకు మఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టరు శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ వెల్లడించారు. అశ్వారావుపేట, బూర్గంపాడు, యెల్లందు, గుడిమెళ్ల, కూసుమంచి, వరరామచంద్రపురంలో క్లస్టరు స్కీముక్రింద విద్యుదీకరణ కార్యక్రమం అమలు జరపబడుతుందని ఆయన చెప్పారు.

శ్రీ కె. ఆనంతలాములు స్వాగతంచెప్పారు. శ్రీ నాయుడు వందన సమర్పణ చేశారు.

ఖమ్మంలో 6 లక్షల నిల్వలపై దాడి

ఖమ్మం, జులై 15: పౌర సరఫరా అధికారులు ఇక్కడ 19 గొడవుసులపై దాడి చేసి లక్షకు నిల్వలకు సంబంధించిన 3కేసులు పట్టుకున్నారు.

మూడు రోజులపాటు జరిగిన ఈ దాడిలో 315 బస్తాల బియ్యం, 261 బస్తాల పప్పు దినుసులు దొరికాయని జిల్లా కలెక్టరు పత్రికావారికి తెలియజేశారు.

లాభాలు తగ్గించుకోవాలని భోపాల్ వర్తకుల నిర్ణయం

భోపాల్, జూలై 15: అధికంగా లాభాలు ఆర్జించరాదని, అక్రమంగా వస్తువులను నిలువ చేయరాదని, మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలను తు. చ. తప్పకుండా అమలు పరచాలని భోపాల్ వర్తకులు తీర్మానించారు.

భోపాల్ కిరాణా వర్తకుల సమాఖ్యవారు వారాంతంలో కలెక్టర్‌తో చర్చలు జరిపారు. ఈ చర్చల సందర్భంగా 1 శాతం మాత్రమే లాభాన్ని సంపాదించాలని, వివిధ రకాల బియ్యం ధరను క్వింటాల్‌కు రు. 25 నించి రు. 30 వరకూ తగ్గించాలని వారు నిర్ణయించారు ఇతర నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించడానికి కూడా వారు అంగీకరించారు.

కిరసిన్ వగైరా ధరల పెంపు ప్రభావం ప్రభుత్వప్రతినిధివివరణ

న్యూఢిల్లీ, జులై 15: పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెరుగుదల ప్రభావం చాలా స్వల్పమేనని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

"వమురు పరిశ్రమలో రు. 140కోట్ల తోటును స్థూలంగా పూడ్చడానికి ఈ ధరల హెచ్చింపు అవసరమయింది. ఇందులో రు. 127 కోట్లు క్రూడాయిల్ దిగుమతి ధరలలో తేడాలకు రు. 6 కోట్లు శుద్ధి చేయడానికి అయ్యే ఖర్చులో పెరుగుదలకు రు. 7 కోట్లు సరీనా మార్కెటింగుకు అయ్యే ఖర్చులో పెరుగుదలకు సంబంధించినది" అని వివరించారు.

ఫర్నేస్ చమురు ధర పెరుగుదలప్రభావం నిత్యావసర వస్తువుల ధరలపై చాలా కొద్దిగానే వుంటుందని ఉత్పత్తి ఖర్చుల విషయంలో ఈ చమురు ధర పెరుగుదలస్వల్పంగా వుండడమే ఇందుకు కారణమని అన్నారు. రిజర్వు బాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు శ్రీ కె. ఎస్. కృష్ణస్వామి అధ్యక్షులుగా ఏర్పాటయిన చమురు ధరల సంఘం లాత్కాలిక నివేదిక ఆధారంగా ఈ పెరుగుదల సిఫార్సు చేయబడింది. తుది నివేదిక సెప్టెంబరులోగా రావచ్చని భావించబడుతున్నది. అయినా అందులో పెద్దమార్పు లేవీ వుండకపోవవచ్చని అధికార ప్రతినిధి సూచించారు. ఈసంఘం ఈ సంగతి ప్రభుత్వానికి తెలియజేసిందని అన్నారు. క్రూడాయిల్ ధరల పెరుగుదల అవకాశాలు గురించి ప్రత్యేకంగా ఒకసారి ఒక సూత్రాన్ని కమిటీ రూపొందించాక ఇక ప్రభుత్వమే ధరలు నిర్ణయించవలసి వుంటుందని స్పష్టం చేశారు.

ఫిబ్రవరిలోనే లాత్కాలిక నివేదిక సమర్పించబడింది. అయినా నిర్ణయాలు చేయడానికి ప్రభుత్వానికి కొంతకాలం పట్టింది. ధరల పెంపుదల కారణాలు వివరిస్తూ నిరుడు సెప్టెంబరులో ధరలు సవరించినపుడు క్రూడ్ దిగుమతి ఖర్చు టన్నుకు రూ. 640 అని భావించారు. రు. 715 దాకా పెరిగిందని అదేవిధంగా చమురు ఒడి చేసే ఖర్చు కూడా టన్నుకు రు. 3 పెరిగింది. మార్కెటింగు ఖర్చు మొత్తం రు. 7 కోట్లు పెరిగిందని వివరించారు.

దేశీయమయిన క్రూడాయిల్ శుద్ధి చేసిన పెట్రోలియం ఉత్పత్తుల ఖర్చు లెక్కలు వేసేటప్పుడు 'దిగుమతి సరి సమాన స్థితి' అనే సూత్రాన్ని కమిటీ త్రోసిపుచ్చింది. నిజానికి ప్రభుత్వమే ఈ సూత్రాన్ని కొంతకాలం క్రిందటే పెట్రోలియం ఉత్పత్తుల ధరలు నిర్ణయించేటప్పుడు వదలివేసింది. ఇప్పుడు కమిటీ సిఫార్సులను ఆమోదించింది.

రిటెన్షన్ ధరలు లెక్కవేసేటప్పుడు ఈ కమిటీ పేర్కొన్న ప్రమాణాలు, సూత్రాలు అన్నిటినీ ప్రభుత్వం అంగీకరించింది.

వర్కింగ్ మూల ధనంపై 15 శాతం లాభం, నికరమయిన ఆస్తులపై 10శాతం లాభం మామూలు పరిస్థితులలో వుండాలని అది చాలునని ప్రభుత్వం భావించింది.

లాకప్‌నుంచి నేరస్థుని పరారీ

హైదరాబాద్, జులై 15 : దొంగతనం నేరానికి కొడవలూరులో లాకప్‌లో వుంచబడిన టంగుటూరు సెంచలయ్య అనేవ్యక్తి 13వ తేదీ ప్రాతఃకాలం లాకప్ నుంచి తప్పించుకు పారిపోయాడని సిరిసిల్ల ఐ. బి. కార్యాలయం ప్రకటిస్తున్నది. నేరస్థుని వయస్సు 20 ఏండ్లు. కోవూరు తాలూకా కొత్త వంగల్లు గ్రామ వాస్తవ్యుడు. 14వ తేదీన ఇతనిని మేజిస్ట్రేటు ఎదుట హాజరుపరచవలసి వున్నది. కాని లాకప్ పైకప్పుకు రంధ్రం చేసి పరిపోయాడు.

బట్టల మిల్లుల్లో సమ్మె నిషేధం

భోపాల్, జులై 14 : మధ్యప్రదేశ్‌లోని 9 జిల్లాలలో గల బట్టల మిల్లులలో ఆరు నెలలపాటు రక్షణ నిబంధనల క్రింద సమ్మెలు నిషేధిస్తూ భారత ప్రభుత్వం ఉత్తర్వులు చేసింది. ఇది వెంటనే అమలులోకి వచ్చింది.

ఇందోర్, దేవాస్, ఉజ్జయిన్, ధార్, రత్లాం, మండసోర్, రుజువా, సత్నా, తూర్పు నిమాన్ జిల్లాలలో ఈ నిషేధం అమలు జరుగుతుంది.

నగరవార్తలు

కొత్త తపాలాబిళ్లలు

ఆంధ్ర సర్కిల్ పోస్ట్‌మాస్టర్ జనరల్ శ్రీ పి. ఎస్. రామవాచారి నేడిక్కడ ప్రధాన తపాలా కార్యాలయంలోని ఫిలాటెలిక్ బ్యూరోలో 5 కొత్త తపాలాబిళ్లలను విడుదల చేశారు. ఈ బిళ్లల కొనుగోలుకు మంచి రద్దీ వుంది. బిళ్లల విక్రయానికి జి. పి. వో. పోస్ట్‌మాస్టర్ శ్రీ ఎస్. ఎస్. కులకర్ణి తగు ఏర్పాట్లు చేశారు.

శ్రీ మహాకాళి దేవాలయ సంఘం

శ్రీ మహాకాళి దేవాలయ సంఘం సర్వసభ్య సమావేశం ఈ నెల 13 వ గౌలిపురాలో శ్రీ కె. జానకిరామ్ అధ్యక్షతన జరిగింది. ఈ క్రిందివారిలో కార్యవర్గాని ఎన్నుకున్నారు శ్రీయుతులు కె. జానకిరామ్ (అధ్యక్షుడు). జి. బాబు (ఉపాధ్యక్షుడు) కె. శివశంకర్ (ప్రధాన కార్యదర్శి), కె. జ్ఞానేశ్వర్ (సంయుక్త కార్యదర్శి) వై. సెంటయ్య (కోశాధికారి) బి. శివన్, ఎ. నరేందర్, సలహాదారులు ఎం. పాండు, కె. ఎస్. రుశ్యేంద్ర (ఆడిటర్లు).

నాల్గవతరగతి సిబ్బంది

ఖజానాలు, అకౌంట్స్ విభాగం డైరెక్టర్ కార్యాలయంలో పనిచేసే 4 వ తరగతి ఉద్యోగుల సంఘ సర్వసభ్య సమావేశంలో ఈ క్రిందివారిని కార్యనిర్వాహకులుగా ఎన్నుకున్నారు. శ్రీయుతులు ఎం. వెంకయ్య (అధ్యక్షుడు), మహ్మద్ సిరాజుద్దీన్ (ఉపాధ్యక్షుడు) డి. రామయ్య (కార్యదర్శి) ఇ. దీనదానం (సంయుక్త కార్యదర్శి) టి. రాజయ్య (కోశాధికారి).

ప్రకృతి వైద్యశిక్షణ

ప్రకృతి వైద్య శిక్షణలో 10 రోజుల ప్రవేశ కోర్సుకు నిన్న ఇక్కడ సిద్ధంబర్ లజార్‌లో డాక్టర్ జెటానంద్ రాష్ట్ర వాది ప్రారంభోత్సవం చేశారు. డాక్టర్ కమలాదేవి, డాక్టర్ అహ్మద్ రసూల్, డాక్టర్ హుసేనరాజు, శ్రీయుతులు మీర్ అహ్మద్ అలీ, రుశ్వరయ్య, హైదర్ అలీ, సయ్యద్ అబ్దుల్ ఘనీ ప్రభృతులు ప్రకృతి వైద్య విశిష్టత గురించి ప్రసంగించారు. శ్రీమతి వాణి వందన సమర్పణ చేశారు.

చలం సాహిత్యం

